# ఓటుతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ

కొల్లాపూర్: ఓటుతోనే ప్రజాస్వామ్య పరిరక్షణ సాధ్యమని ప్రిన్సిపాల్ రామరాజు యాదవ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓటరు నమోదుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. శుక్రవారం కళాశాల ఆవరణలో స్వీప్ క్యాంపెయిన్ అండ్ ఓటర్ ఎంగేజ్‌మెంట్ యాక్టివిటీస్‌లో భాగంగా విద్యార్థులు మానవహారం ఏర్పాటు చేశారు. అనంతరం ఓటరు ప్రాధాన్యతను తెలియజేసే సంకల్ప పత్రాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రామరాజు యాదవ్ మాట్లాడారు. ప్రజాస్వామ్య పాలనలో మంచి నాయకులను ఎన్నుకునేందుకు ఓటు హక్కు ఎంతో కీలమన్నారు. అంతకుముందు



సంకల్ప పత్రాలను చూపుతున్న విద్యార్థులు

కళాశాలలో అంతర్జాతీయ వినియోగదారుల దినోత్సవం నిర్వహించారు. వినియోగదారుల ఆవశ్యకత గూర్చి అధ్యాపకులు వివరించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఉదయ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ పీఓ కురుమయ్య, అధ్యాపకులు పాల్గొన్నారు.

# ఓటింగ్‌పై విద్యార్థులకు అవగాహన



కాలేజీ ఆవరణలో మానవహారం నిర్వహిస్తున్న విద్యార్థులు, కళాశాల సిబ్బంది

కొల్లాపూర్, మార్చి 15: కలెక్టర్ ఆదేశాల మేరకు స్వీప్ కార్య క్రమంలో భాగంగా శు క్రవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళా శాలలో ఎన్ఎస్ఎస్, పొలిటికల్ సైన్స్ వి భాగం ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ రామరా జుయాదవ్ అధ్యక్షతన విద్యార్థులకు ఓ టింగ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మా నవహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భం గా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ 18 ఏండ్లు నిండిన యువత ఓటరుగా నమోదు చేసు కొని నిష్పక్షపాతంగా ఎలాంటి ప్రలోభాల కులోను కాకుండా ఓటు హక్కు వినియో గించుకొని ప్రజాస్వామ్య సంప్రదాయా లను నిలబెట్టాలన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఉదయ్‌కుమార్, ఎన్ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ కురుమయ్య,కళా శాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మన తెలంగాణ
అక్షరం సాక్షిగా ఇది ప్రజల పక్షం

# ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన



**మన తెలంగాణ/ కొల్లాపూర్ రూరల్ :** కొల్లాపూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం పొలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ ఇటిక్యాల రామరాజు యాదవ్ అధ్యక్షతన ఓటు హక్కు పై అవగాహన కార్యక్రమం నిర్వహించి మానవహారం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకుని, నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా, నిర్భయంగా ఎలాంటి ప్రలోభాలకు లోనుకాకుండా ఓటు హక్కును వినియోగించుకుని, ప్రజాస్వామ్య సంప్రదాయాలను నిలబెట్టాలని సూచించారు. అనంతరం కళాశాల ఆవరణంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులతో కలిసి ఓటింగ్ పై మానవహారం చేపట్టడం జరిగింది. అనంతరం విద్యార్థుల నుంచి ఓటరు సంకల్ప పత్యాలను తీసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎమ్ఎన్. ఉదయ్‌కుమార్, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.